విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 30 మే 2025 పేజీలు : 7 వెల : 2.00


## అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి

## మరింతగా తీసుకువెళ్లండి సీఎం రేవంత్



తెలంగాణా లో స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి. ఉమ్మడి పాలమూరు జిల్లాకు ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటీ ని మంజూరు చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యేలు జి.మధుసూదన్ రెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, మేఘారెడ్డి, శ్రీహరి, పర్ణిక రెడ్డి, ఈర్లపల్లి శంకర్ తదితరులు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి ని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. త్రిబుల్ ఐటీ ఏర్పాటు వల్ల పాలమూరు జిల్లా మరింత అభివృద్ధి సాధించేందుకు అవకాశాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యేలు సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళదామా..! అని అడిగితే అభివృద్ధి.. సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారు. ప్రధాన రాజకీయ ప్రతిపక్ష పార్టీలు పలు కారణాలతో డీల పడిపోయి ఉన్నాయి.ఎన్నికలకు వెళితే మనం స్థానిక సంస్థల ఎన్నికల అన్నింటిలో ఘనవిజయం సాధించే అవకాశాలు ఉంటాయని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లండి.. పెండింగ్ ప్రాజెక్టులు, ఎట్టిపోతల పనులను పూర్తిచేసేందుకు చర్యలు చేపడతాం.మహబూబ్ నగర్ జిల్లాకు మంజూరి అయిన ట్రిపుల్ ఐటీ ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిద్దాం.. జూన్ మొదటి లేదా రెండవ వారం లోపు క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేద్దామని ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలకు తెలిపారు. సాధ్యమైనంత త్వరలో నాలుగు ఎకరాల లోపు పొలం ఉన్న రైతులకు రైతు భరోసా డబ్బులను వారి ఖాతాలలో వేసి.. మిగతా నాలుగు ఎకరాలకు పైబడి ఉన్న రైతులకు జూన్ రెండు లేదా మూడవ వారం లోపు రైతు భరోసా డబ్బులు వేసేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. జూన్ చివరి వారం నుండి వరుసగా సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మునిసిపాలిటీ షెడ్యూలు ప్రకటించి.. నోటిఫికేషన్ విడుదల చేసి జూలై చివరి వారం నుండి.. ఆగస్టు మొదటి వారంలోపు ఎన్నికలను పూర్తి చేసేందుకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చెయ్యాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు.

## పెద్దపల్లి ఎంపీ రిక్వెస్ట్ తో పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో

## తిరిగి కరీంనగర్ తిరుపతి బై వీక్లీ ఎక్స్ ప్రెస్ హాల్టింగ్




పెద్దపల్లిలో ఈ హాల్టింగ్ నిలిపివేయడం వల్ల చాలా మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, ప్రయాణికుల ఖర్చు పెరగడమే కాకుండా తిరుపతి దైవ దర్శనానికి వెళ్లలేకపోతున్నారని సౌత్ సెంట్రల్ రైల్వే దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. ఎంపీ చెప్పిన విషయాన్ని విన్న సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు వెంటనే స్పందించారు. తొలగించిన హాల్టింగ్?ను రైల్వే శాఖ పునరుద్ధరించింది. పెద్దపల్లి ఎంపీ రిక్వెస్ట్?తో పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో తిరిగి కరీంనగర్ తిరుపతి బై వీక్లీ ఎక్స్ ప్రెస్ హాల్టింగ్ పునరుద్ధరించామని రైల్వే జనరల్ మేనేజర్ అధికారికంగా ప్రకటించారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్?లో నిలిచిపోయిన హాల్టింగ్ తిరిగి ప్రారంభం కావడంతో పెద్దపల్లి జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ఎంపీ వినతులతో రైల్వే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవడం పెద్దపల్లి ప్రజల అదృష్టమని జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేశారు. హాల్టింగ్ పునరుద్ధరించడంతో సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి ఎంపీ వెంట చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కూడా ఉన్నారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ హాల్టింగ్ పునరుద్ధరించడంపై హర్షం వ్యక్తం చేశారు.

## వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని

### మూసివేస్తున్నట్టు వస్తున్న పుకార్లను నమ్మవద్దు ఆలయ ఈవో వినోద్



వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని జూన్ 15 నుండి మూసివేస్తున్నట్టు వస్తున్న పుకార్లను నమ్మవద్దని ఆలయ ఈవో వినోద్ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో రాజన్న ఆలయం మూసివేస్తున్నారంటూ విస్తృతంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో గురువారం ఈ.వో ఈ విషయంపై స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. వేములవాడ రాజన్న ఆలయం మూసివేత అంశంలో కొన్ని రోజులుగా తప్పుడు ప్రచారాలు జరుగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, కానీ భక్తులేవరూ ఈ వార్తలను నమ్మవద్దని కోరారు. భక్తులను తప్పుదోవ పట్టించే ఇలాంటి వార్తలను సామాజిక మాధ్యమాల్లోనూ ఎవరు షేర్ చేయవద్దని, వేములవాడ రాజన్న ఆలయానికి సంబంధించిన ఎలాంటి సమాచారమైనా రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి గానీ లేదంటే ఆలయ అధికారుల నుండి గానీ వస్తుందని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలను భక్తులు ఎవరు నమ్మవద్దని, ఇలా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఇప్పటికే తప్పుడు వార్తలను ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాజన్న ఆలయానికి సంబంధించిన ఎలాంటి సమాచారం కావాలన్నా దేవస్థానం అధికారిక వెబ్ సైట్ ను సందర్శించాలని లేదంటే తమను నేరుగా సంప్రదించాలని భక్తులకు సూచించారు.

## ఆమె వాదనకు న్యాయమూర్తే విస్తుపోయారు

### కెమిస్ట్రీ పాండిత్యం అంతా చూపించిన మహిళా ప్రొఫెసర్




భర్తను కరెంట్ షాక్ ఇచ్చి చంపారంటూ 60 ఏళ్ల మమతా పాఠక్‌పై అభియోగాలు నమోదయ్యాయి. డ్రైవర్ వాంగ్మూలం, దర్యాప్తులో వెలుగు చూసిన విషయాలు ఆమెనే నిందితురాలు అనడానికి బలం చేకూర్చాయి. మరోవైపు పోస్ట్‌మార్టం రిపోర్ట్ సైతం ఆమె భర్తది సాధారణ మరణం కాదని పేర్కొంది. మధ్యప్రదేశ్ హైకోర్టులో విచారణ సందర్భంగా ప్రొఫెసర్ మమతా పాఠక్‌ని ప్రశ్నించారు. దానికి ఆమె జస్టిస్ వివేక్ అగర్వాల్, జస్టిస్ దేవ్‌నారాయణ్ మిశ్రా డివిజన్ బెంచ్ ముందు తన కెమిస్ట్రీ పాండిత్యం అంతా చూపించారు. ఆ పోస్ట్‌మార్టం రిపోర్ట్ మొత్తం తప్పు అన్నట్లుగా.. రసాయనాత్మకంగా విశ్లేషణ ఇచ్చారు. తాను కరెంట్ షాక్ ఇచ్చి చంపినట్లయితే.. విద్యుత్ ప్రవాహం కణజాలలతో ఎలా రసాయనక చర్య జరుపుతుందో కెమిస్ట్రీ ల్యాబ్‌లోనే నిర్ధారించగలమని అన్నారు. ముఖ్యంగా ఆమ్ల ఆధారిత విభజనతో రసాయనిక ల్యాబ్‌లో వెల్లడించగలరని, దృశ్యమానంగా చూపించడం అసలు వీలు కాదని చెప్పారు. అందువల్ల పోస్ట్‌మార్టంలో.. శరీరంపై ఉన్నవి థర్మల్ బర్న్, విద్యుత్ బర్న్ గుర్తులా అనేది గుర్తించడం సాధ్యం కాదని వివరణ ఇచ్చారామె. ఆమె చెప్పింది విని జడ్జిలు నిర్ఘాంతపోయారు. ఈ కేసు న్యాయవ్యవస్థనే దిగ్భ్రాంతి గురిచేసిందని, ఇదొక అసాధారణమైన కేసుగా అభివర్ణించింది హైకోర్టు. ఈ మేరకు ధర్మాసనం మమత్ పాఠక్ కేసు విచారణ సందర్భంగా సోషల్ మీడియాలో పోస్ట్‌లో ఇలా పేర్కొనడంతో నెట్టింట వైరల్‌గా మారింది. ఏప్రిల్ 29, 2021న మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్‌లో, మమతా పాఠక్ తన భర్త నీరజ్ పాఠక్‌కు అధిక మోతాదులో నిద్రమాత్రలు ఇచ్చి, కరెంట్ షాక్‌కు గురిచేసి హతమార్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆ తర్వాత ఆమె తన కొడుకుతో కలిసి ఝాన్సీకి బయలుదేరినట్లు సమాచారం. అయితే పోలీసుల విచారణలో..ఆమె తన భర్త నీరజ్ పాఠక్‌ని హింసించినట్లు డ్రైవర్ ఇచ్చిన వాంగ్మూలంతో ఆమె కేసు అనూహ్య మలుపు తీసుకుంది. అలాగే వైవాహిక జీవితంలో పలు వివాదాలు కూడా కారణమని తేలింది. ఈ నేపథ్యంలో ఆమె ముందస్తు ప్రణాళికతో ఈ హ్యతకు పాల్పడినట్లు నిర్ధారిస్తూ సెషన్‌కోర్టు ఆమెకు జీవిత ఖైదు విధించింది. ఆ తర్వాత ఆమె హైకోర్టును ఆశ్రయించి.. గతేడాదే బెయిల్ పొందారామె. ప్రస్తుతం ఆమె బెయిల్‌పై బయటే ఉన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో
సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన
తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్
ఎంపిక కోసం ఇప్పుడే సంప్రదించండి...
కార్తీకేయ సోలార్ పవర్
SOLAR HOME
సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి
ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.
ప్రొడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు 5 సంవత్సరాల సర్వీస్ వారంటీ
కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద లేదా రేకుల షేడ్ మీద 200-250 SFT
V GUARD | TATA POWER SOLAROOF | adani Solar | PREMIER SOLAR
3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/- మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది
1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-
EMI ఆప్షన్ అందుబాటులో ఉంది
SBI | Union Bank of India
Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

## బత్తుల త్రివేణి దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న టీజేఎంయు నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 29 (మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం నాయకులగూడెం గ్రామస్తుడు బి ఆర్ ఎస్ నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి బత్తుల త్రివేణి దశదిన కార్యక్రమంలో శ్రద్ధాంజలి ఘటిస్తూ త్రివేణి మరణం విచారకరం ఆ కుటుంబంలో ఆమె ఎప్పటికీ నిలిచి ఉంటారు అని బత్తుల వీరయ్య కు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని టీజేఎంయు మరియు గ్రామ నాయకులు ఆధ్వర్యంలో ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారికి మనోధైర్యం కలిగించాలని భగవంతుని కోరుతున్నామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిజిఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ మరియు సిపిఐ నాయకుడు కోమరికృష్ణ కత్తి బాలకృష్ణ లాయర్శ్రీనివాస్ సుధీర్ డాక్టర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## అహల్య భాయ్ జయంతి వేడుకలు...

**మల్యాల. మే 29(మన వార్త ప్రతినిధి)**



మల్యాల మండల బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో అహల్యబాయి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రాజమాత అహల్యబాయి హెూల్కర్ 28 ఏళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని, అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న కులవృత్తులను చేసుకోవడానికి అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు ఇచ్చి కులవృత్తులను, చేతి వృత్తులను ప్రోత్సహించిందని ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఆమె సేవలను కొనియాడారు. చేనేత వస్త్రాలు తయారు చేస్తున్న రమేష్. శంకరయ్య. పన్నాటి శంకరయ్య. మహేష్ కార్మికులను సన్మానం చేశారు. నాయకులతో కలిసి వస్త్రాలు తయారుచేసే విధానాన్ని పరిశీలించారు. రెండు వందల డెబ్భై సంవత్సరాల క్రితమే రాణి అహల్యబాయి తన ఏలుబడిలో ఉన్న రాజ్యంలోని మహేశ్వరం వద్ద వస్త్ర పరిశ్రమలను నెలకొల్పి చేనేత వృత్తిని ప్రోత్సహించినదని ఆకాలంలోనే బంగారు, వెండితో జరి, పట్టు చీరలు తయారుచేశారని ఆచీరలు మహేశ్వరం చీరలుగా ఎంతో ప్రాచుర్యం పొంది విదేశాలకు సైతం ఎగుమతి చేశారని అన్నారు.రాణి అహల్యబాయి నిత్యం ప్రజాక్షేత్రంలో పర్యటించి రోజుకొక్క చేతివృత్తుల వారితో, కులవృత్తుల వారితో విడివిడిగా సమావేశమయి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారని, అంతేకాకుండ వారితో కుల, మత, వర్ణ, లింగ భేదం లేకుండా సహపంక్తి భోజనాలు కూడా చేసేవారని అందుకే ఆమెను రాజమాత అని పిలిచేవారని అన్నారు. ఎలాంటి నేలల్లో ఎలాంటి పంటలు వేయాలి రైతులకు ఎంతమేరకు రాయితీ ఇవ్వాలో అని నిర్ణయించి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించిందని తెలిపారు. అహల్య బాయి యొక్క పాలనను స్ఫూర్తిగా తీసుకొని నేడు నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నారని అందుకే చేతి వృత్తులను, కులవృత్తులను ప్రోత్సహించడానికి విశ్వకర్మ యోజన పథకం, ఆత్మ నిర్భర్ భారత్,మేక్ ఇండియా, మేడ్ ఇండియా, స్కిల్ ఇండియా ద్వారా పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తూ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని 4వ స్థానానికి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. దేశంలో ప్రాథమిక రంగం అయిన వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ ఎరువులపై వేలకోట్లు రాయితీలు ఇచ్చి పెట్టుబడి సాయంగా ఏడాదికి ఎకరాకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా అరువేల రూపాయలు ఇచ్చి రైతును రాజును చేయాలనే దృఢ సంకల్పంతో అహల్యబాయి,అంబెద్కర్ ఆలోచనలకు అనుగుణంగా అంత్యోదయ అనే మూల సిద్ధాంతంతో నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. అందుకే పదకొండేళ్ల పాలనలో 18వేల ఆదివాసీ గ్రామాలకు, తండాలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించారని అన్నారు.అనంతరం చేనేత కార్మికులకు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఓబీసీ మద్దతుల్లో ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, కరబుజ చక్రం గౌడ్, కటకం లత, అవుదుర్తి రమ, సునంద, రాజ్ కుమార్, బండారి రాజు, సొనాకుల శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, మిరుదొడ్డి హరీష్, గడ్డం చిన్న మల్లేశం, కటకం హర్షవర్ధన్, సంఘ శంకర్, బైరి విజయ్, పంబాల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్




**వేములవాడ , మే 29 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు,ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి,వానా కాలం పంట సన్నద్ధత అనే నాలుగు అంశాలపై జరిగిన సమీక్ష సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ,మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ ,ముఖ్యమంత్రి సలహదారు హర్కల వేణుగోపాల్ తో, ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీల తో,జిల్లా కలెక్టర్ లు,అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



**నార్సింగి మే 29**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్,స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో ఆశ వర్కర్లకు, ఏ.ఎన్.ఎం లకు వర్షా కాలంలో మలేరియా,డెంగ్యూ,చికున్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున వాటి నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షా కాలం లో సీజనల్ వ్యాధులు చెలరేగే అవకాశాలు ఉన్నందువల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని,మొట్ట మొదటగా ఇంటి పరిసరాలలో వాన నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.అనంతరం ఇంట్లో,పరిసర ప్రాంతాలలో పాత టైర్లు, కట్టెలు,నీరు నిలువ ఉండే వాటిని తొలగించాలని, లేకపోతే వాటి మీద దోమలు గుడ్లు పెడ తాయని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చీకున్ గున్యా లాంటి వ్యాధులకు కారణమయ్యే దోమల పునరుత్పత్తి జరిగి రోగాలు ప్రబలు తాయని పేర్కొన్నారు.సాధ్యమైనంత వరకు పరిసరాలలో నీటి నిలువను నివారించాలని అన్నారు.మనకు త్రాగే నీరు సరఫరా చేసే పైపులు ఎక్కడైనా లీకేజులు ఉంటే వర్షం నీటి వల్ల కలుషితం అయ్యే అవకాశాలు ఉన్నాయని,తద్వారా ఇన్ఫెక్షన్లు సోకి వాంతులు,విరేచనాలు అయ్యే అవకాశం ఉందని,అందరూ తప్పనిసరిగా కాచి వడబోసిన నీటినే తాగాలని అన్నారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని,వేడి వేడి ఆహారం తీసుకోవాలని,నిలువ ఉంచిన లేదా బయటి ఆహారం ఎట్టి పరిస్థితుల్లోనూ తినకూడదని సూచించారు.ఈ కాలంలో దోమలు ఎక్కువగా ఉంటాయని సాధ్యమైతే దోమ తెరలను వాడాలని,లేదా దోమలను నివారించడం కోసం దోమల అగర్బత్తుల ను వాడాలని కోరారు.

## రామాయంపేట మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**రామాయంపేట**
**మే 29**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విస్తృతంగా పరిటించారు ముందుగా తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. జూన్ 3 నుంచి భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహణ ప్రణాళికలు సంబంధించిన వివరాలను తాసిల్దార్ రజని నీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని సిద్దిపేట రోడ్ లో గల మల్లం చెరువు సుందరీ కరణ చేపట్టాల్సిన వాటిపై ఇరిగేషన్ మరియు మున్సిపల్ అధికారులకు కలిసి పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మల్లం చెరువు పర్యాటక ప్రాంతంగా సుందరీకరణలో భాగంగా. ప్రతిపాదనలు సిద్ధం చేసి సుందరీకరణలో గ్రీనరీ, ఫౌంటెన్, సీసీ రోడ్డు, ప్లాంటేషన్, సిటింగ్ ఏరియా .గార్డెన్, పార్కింగ్ స్థలాలు సంబంధిత వివరాలను ప్రజలు ఆహ్లాదంగా గడిపేందుకు నూతన హంగులతో చెరువులను సుందరీకరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, తాసిల్దార్ రజని,మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ వారోత్సవాలు



**రామాయంపేటమే 29(మన వార్త ప్రతినిధి నరేందర్)** రామాయంపేట మండలం అక్కన్నపేట అటవీ బీట్‌లో ప్లాస్టిక్ చెత్త సేకరణపై ప్రపంచ పర్యావరణ వారోత్సవాలను పురస్కరించుకొని అటవీ శాఖ రేంజ్ అధికారి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అటవీ శాఖ రేంజ్ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ వారోత్సవాలను పురస్కరించుకొని అటవీశాఖ ఆధ్వర్యంలో అటవీ అధికారులచే వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలకు అవగాహన నిమిత్తం ప్లాస్టిక్, బ్యాగులను నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని పేర్కొన్నారు.పర్యావరణ పై ప్రజలకు మేలుకొలుపు రావాలని భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సామాజిక బాధ్యతగా తీసుకొని వాటిని సంరక్షించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ఇందులో కేవలం ప్రభుత్వాలదే అటవీశాఖ అధికారుల బాధ్యత అనకుండా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టం అమలుకు నిఘా కమిటి వేయాలి



**-కొండాపురం నర్సింలు...**

**జహీరాబాద్, మే (మన వార్తా)**: విద్యా హక్కు చట్టం అమలుకు తల్లి తండ్రులతో కూడిన నిఘా కమిటి వేయాలని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండాపురం నర్సింలు పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యా హక్కు చట్టం అమలు చేస్తూ, ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించవలసి ఉన్నప్పటికీ, డబ్బు సంపాదనే ధ్యేయంగా విద్యా హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్నాయని నర్సింలు విమర్శించారు. ప్రైవేటు విద్యాసంస్థలను నడుపుతున్న యాజమాన్యాలు కనీస ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా, ఎల్కేజి నుండి ఇంజనీరింగ్ వరకు తమ ఇష్టం వచ్చినట్లు ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థుల తల్లి తండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. విద్యాసంస్థలు రాజకీయ నాయకులవి, వారి అనుయాయులవి కావడంతో పాటు, విద్యాసంస్థల యాజమాన్యాలు, విధ్యాధికారులు సన్నిహితులుగా మెలగడంతో అక్రమంగా నడిపిస్తున్న విద్యాలయాల తీరుపై చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అడ్డగోలుగా డిపాజిట్ లు వసూలు చేస్తూ, స్టేషనరీ, యూనిఫాం, షూ లను విద్యాసంస్థలే విక్రయిస్తున్నారని అన్నారు. విద్యా ను పూర్తిగా వ్యాపారంగా మార్చారని, ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోక పోతే పేద ప్రజలకు విధ్య ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విధ్యాభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యమని, విద్యారంగం పట్ల ప్రభుత్వాల తీరు మారకపోతే, సామాన్యుడి విద్యకోసం విద్యా ఉద్యమం తప్పదని నర్సింలు హెచ్చరించారు.

## రైతులకు సబ్సిడీపై అందుబాటులో జీలుగా విత్తనాలు



**చిన్న శంకరంపేట మే 29 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం తో పాటు మండలంలోని గవ్వల పల్లి గ్రామంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలలో జీలుగు విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ సూచించారు, కావలసిన రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం తో మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి ద్వారా పరిమిట్ తీసుకుని దుకాణాలలో జీలుగ విత్తనాలు కొనుగోలు చేయాలని, ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు.

## ఎరువులు విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు



**చిన్న శంకరంపేట మే 29 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలంలోని గవ్వలపల్లి, ఖాజాపూర్, చిన్న శంకరంపేట, తో పాటు పలు గ్రామాలలో ఎరువులు మరియు విత్తనా దుకాణాలను మండల వ్యవసాయ అధికారి లక్ష్మీప్రవీణ్, స్థానిక ఎస్సై నారాయణ గౌడ్, లు తనిఖీ చేశారు, పలు దుకాణాలలోని రికార్డులను పరిశీలించారు, అనంతరం వారు మాట్లాడుతూ లైసెన్సులు లేకుండా విత్తన వ్యాపారం నిర్వహించి, విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యాపారస్తులను హెచ్చరించారు, రైతులు కొనుగోలు చేసిన ఎరువులు విత్తనాలకు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని, సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది కాబట్టి కొనుగోలు చేసిన రసీదులను జాగ్రత్తగా ఉంచుకోవాలని వారు రైతులకు సూచించారు, ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాలలో విత్తనాలు నిల్వ ఉంచి విక్రయించిన వారి సమాచారం అధికారులకు తెలియజేయాలని వారు తెలిపారు, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకొని వాటిని కాపాడుకోవాలని విత్తనాలు మొలకెత్తుకున్న అవి నకిలీ విత్తనాలను తేలిన వ్యాపారస్తులపై చర్యలు తీసుకునేందుకు ఆ రసీదులు అవసర పడతాయని వారన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో జిల్లా ఫస్ట్




**-జిల్లా కలెక్టర్ కు మంత్రుల అభినందనలు...**

**వేములవాడ , మే 29 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా అధికారులను మంత్రులు అభినందించారు.జిల్లాకు మంజూరు అయిన 7862 ఇండ్లకు గాను 7808 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్దిదారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 2575 ఇండ్లు, సిరిసిల్ల నియోజకవర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 3608 ఇండ్లు, చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలో ఫేజ్-1,2 లో కలిపి 820 ఇండ్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంతో కలిసి, మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఫేజ్-1లో 42 ఇండ్ల మంజూరు పత్రాలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కలెక్టర్ పంపిణీ చేశారు. ఫేజ్- 2లో 763 మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు. ఫేజ్ 1 కింద జిల్లాలో మొత్తం 439 ఇండ్లు మంజూరు చేయగా, 135 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయి. జిల్లాలోని 11 మండలాల్లో మొదలు పెట్టిన మోడల్ హౌస్ లలో బేస్మెంట్ లెవెల్ లో మూడు, రూఫ్ లెవెల్లో రెండు, స్లాబ్ లెవెల్ లో ఆరు ఇండ్లు ఉన్నాయి.ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ లో గురువారం నిర్వహించగా, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు హాజరై ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా విశిష్ట సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను, జిల్లా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

## ఫర్టిలైజర్ షాప్ లో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించిన గజ్వేల్

# ఇన్స్పెక్టర్ సైదా, వ్యవసాయ అధికారి నాగరాజు



**గజ్వేల్,మే 29( మన వార్త ప్రతినిధి జీ మురళి)** నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం రైతులు ఎరువుల మందులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా షాపు నుండి బిల్లు రసీదు తీసుకోవాలి కుళ్ల విత్తనాలు, విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని అన్నారు.

## జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఆర్యవైశ్య భవన స్థల రిజిస్ట్రేషన్



**-సంఘాన్ని స్వార్థానికి వాడుకుంటున్న ప్రముఖులు ఎవరు...!**

**-ఆగ్రహం వ్యక్తం చేనస్తున్న స్థానిక ఆర్యవైశ్యులు...**

**వేములవాడ (మన వార్త )** వేములవాడ పట్టణ ఆర్యవైశ్యులు అంటే రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు ఉంది. ఇక్కడి వైశ్య సంఘాలు మంచి ఉద్దేశంతో పలు సేవా కార్యక్రమాలు చేయడంలో వారు ముందుండేవారిని గుర్తింపు ఉంది. ఇది ఇలా ఉంటే ఇప్పుడు కొత్తగా వైశ్య సంఘాల పలువురు నాయకుల తీరుపై పట్టణంలో చర్చనీయం తయారైంది. సంఘం ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో స్థలం కొనుగోలు చేశారు. ఆర్యవైశ్య సంఘం పేరుపై ఉండాల్సిన భూమిని కొంత మంది ప్రముఖులు ఓ ట్రస్టుగా ఏర్పడి తమ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో వివాదం చెలరేగింది. సంఘ సభ్యులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్లో సేవా కార్యక్రమాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కొన్న ఈ స్థలంలో కొంత మంది ప్రముఖులు తామే యజమానులమని గత డిసెంబర్ లో తమ పేతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వెలుగు చూసింది..! దీంతో సంఘ సభ్యులంతా తీవ్ర ఆగ్రహానికి లోనైనారు. పట్టణానికి చెందిన సభ్యుల నమ్మకాన్ని, ఆశలను నీరు కారుస్తున్నారని మండిపడుతున్నారు. విషయం బయటికి రావడంతో కాంప్రమైజ్ అవుతామనీ, తమపై ఉన్న రిజిస్ట్రేషన్ రద్దు చేసుకుని తిరిగి సంఘానికి చేస్తామని చెప్పినట్లు వినికిడి..!ఈ విషయంపై ఆర్యవైశ్యులు, స్థానిక ప్రజలు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రముఖులమని చెప్పుకునే కొంతమంది ఆర్యవైశ్యుల తీరు ఇకనైనా మార్చుకోవాలని స్థానిక ఆర్యవైశ్యులు కోరుకుంటున్నారు. లేకపోతే ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణకు ఆదేశించిన డిపిఓ

**జమ్మికుంట, మే 29(మనవార్త)**

సిరిసేడు గ్రామ పంచాయతీ గతంలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి అంకూస్, గ్రామ ప్రత్యేక అధికారిగానున్న ఎంపీవో వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి నిధుల దుర్వినియోగానికి పాల్పడారని ఆర్టిఐ కార్యకర్త జె. అనిల్ ఈ నెల 22న కలెక్టర్ పమేలాసత్పతి, డీపీవో కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సమగ్ర విచారణ జరిపాలని మండల పంచాయతీ అధికారి రాజేశ్వరరావుకు జిల్లా పంచాయతీ అధికారి అదేశాలు జారీ చేశారు. విచారణ నివేదికను ఏడు రోజుల్లోగా పూర్తి చేసి జిల్లా పంచాయతీ కార్యాలయంలో సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిధుల అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేసిన కాలంలో ప్రస్తుతం విచారణ అధికారిగా ఉన్న ఎంపీఓ రాజేశ్వరరావు సుమారు 6 నెలలు పనిచేశారని, అతన్ని ఏ ప్రకారంగా విచారణ అధికారిగా నియమించారని అనిల్ విమర్శించారు. అంటే అతనది తానే స్వయంగా విచారణ చేసుకోవడం ఏమిటని విస్మయం వ్యక్తం చేశారు. విచారణ అధికారిగా ఎంపీ ఓ రాజేశ్వరరావును కాకుండా వేరే అధికారిని విచారణ అధికారిగా నియమించాలని డిమాండ్ చేశారు.

## స్తంభంపల్లి సాయిబాబా ఆలయాన్ని దర్శించుకున్న మనవార్త సీఈవో



**-సాయిబాబా ఆలయ చరిత్ర ఎంతో గొప్పది...**

**వేములవాడ, మే29(మనవార్త)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లిలోని సాయిబాబా ఆలయాన్ని గురువారం నాడు మన వార్త సీఈఓ సంతోష్ దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ గురూజీ శ్రీ శ్రీ శ్రీ దేవదాస్ స్వామి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మన వార్త సీఈఓ సంతోష్ మాట్లాడుతూ స్తంభంపల్లి సాయిబాబా ఆలయాన్ని సందర్శించినప్పటి నుంచే ఎంతో మనసుకు ప్రశాంతత చేకూరిందని ముఖ్యంగా ఇక్కడికి వచ్చే భక్తులు స్వామివారిని దర్శించడం వల్ల తమ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అందుకే సాయిబాబా దేవాలయానికి నిత్యం భక్తులు వస్తుంటారని అన్నారు. ప్రతి గురువారం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఇంతటి మహిమగల దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం మరియు భక్తులు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా తగిన చర్యలు చేపట్టాలి



**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వానాకాలం ప్రారంభం అవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రోజు మినీ మీటింగ్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం మొదలైనందున్న సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని , ముఖ్యంగా పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకంటే ముందే అన్ని పాఠశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శానిటేషన్ చేయించాలన్నారు. డ్రైనేజీలు వాగులు వంటివి పొంగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పరిధిలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , జిల్లా ఆసుపత్రులలో మలేరియా , డెంగ్యూ , విరేచనాలు , టైఫాయిడ్ వంటి వ్యాధులకు అవసరమైన ఔషధాలు , పరీక్షా కిట్లు , ఇతర సామాగ్రి నిల్వ చేయాలని సూచించారు. అలాగే గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలనీ , అన్ని పాఠశాలలు , కార్యాలయాలు మరియు ప్రభుత్వ భవనాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి వాటిని శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దోమల కుట్టకుండ నీటి నిల్వ ఉంచకుండా తొలగించాలన్నారు. అలాగే సబ్ యూనిట్ ఆఫీసుర్లు అందరు సమయానికి ఫాగింగ్ , స్ప్రే లాంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కీటకాల ద్వారా వ్యాపించే వెక్టార్ బోర్న్ డిసీజెస్ ఐన మలేరియా , డెంగ్యూ , చికెన్ గున్య , జికా వైరస్ , ఫైలేరియా మరియు జపనీస్ ఎన్సెఫలైటిస్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆశా , ఏఎన్ఎమ్ , అంగన్వాడీ కార్యకర్తలు , ప్రజా ప్రతినిధులు , స్థానిక సంఘాలు కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు వ్యాధుల నివారణపై ఆరోగ్య విద్య ఇచ్చే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తాగునీటి మూలాల పరిశుభ్రత , క్లోరినేషన్ , పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో పంచాయితీలు , గ్రామ నీటిపారుదల శాఖలు చురుకుగా వ్యవహరించాలన్నారు. నీటి శాంపిళ్లను పరీక్షించి వాటిలో క్లోరిన్ స్థాయిలు , బ్యాక్టీరియా ఉనికిని నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రజల ఆరోగ్యం మరియు భద్రతకు సంబంధించి వర్షాకాలాన్ని సురక్షితంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలందరూ ప్రభుత్వ సూచనలను పాటించి , తమ చుట్టూ పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. యం. మనోహర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు జిల్లా 24 గంటల క్విక్ రెస్పాన్స్ టీమ్స్ను ఏర్పాటు చేయడం జరిగింది తెలియచేసారు. ప్రవాహ ప్రాంతాల్లో తగిన హెచ్చరికలు పెట్టాలని సూచించారు. అలాగే జిల్లా కేంద్రం లో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూములు ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలియచేసారు. ఈ సందర్భంగా జిల్లాలోని సంబందిత శాఖలు ఐన మున్సిపాలిటీలు , పంచాయతీలు , విద్యాశాఖ , బీసీ/ఎస్సీ/గిరిజన సంక్షేమ శాఖలు , ఐసిడిఎస్, పంచాయతీరాజ్ , ఆర్ డబ్ల్యూ ఎస్ తదితర శాఖలు తమ తమ స్థాయిలో సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సమన్మయంతో వాటిని అమలు చేయాలని కోరడం జరిగింది. ప్రతి శాఖ వారి సిబ్బంది , విద్యార్థులు , సంఘాలు , స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , డిపిఓ సునంద , ఆర్ డ బ్ల్యూఎస్ ఈఈ కరుణాకర్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడలో మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**వేములవాడ,మే 29(మనవార్త)** మున్నూరు కాపు వేములవాడ పట్టణ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం గురువారం రోజున కాపు సంఘం భవనంలో చేశారు. అధ్యక్షులు కోయినేని బాలయ్య, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ లు నూతన బాధ్యతలు చేపట్టిన వారిని కండువాతో సత్కరించారు. నూతన కార్యవర్గం వారి వివరాలు ఇలా ఉన్నాయి. గౌరవ అధ్యక్షులుగా నామాల పోచెట్టి, బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మర్రిపెల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజు, వరి లక్ష్మి నారాయణ, నామాల శేఖర్, ఆకుల శ్రీనివాస్, కూరగాయల శంకర్, కోశాధికారిగా రామతీర్థం వెంకటేష్, సంయుక్త కార్యదర్శి గా జయరపు శ్రీధర్, కార్యదర్శులుగా చిలుక దేవరాజు, ఇప్పపుల వినోద్, బుట్టి రమేష్, రైకనపట అంజయ్య, జాయింట్ కార్యదర్శి గా బోనాల శివ, మీడియా కన్వీనర్ గా తొగరి కరుణాకర్, ముఖ్య సలహా దారులుగా చిలుక రమేష్, వరాల దేవయ్య, నామాల లక్ష్మిరాజాం, నామాల రాజేశం, రామతీర్థం రాజు, బింగి మహేష్, కోయినేని శ్రీనివాస్, కొల రామ్మూర్తి లను నియమించారు. ఈ సందర్భంగా వారితో ప్రమాణ స్వీకారం చేపించారు. కుల అభివృద్ధి లక్ష్యమే ధ్యేయంగా పాటుపడాలని పిలుపునిచ్చారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న మాజీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి రిటైర్డ్ ఐఏఎస్



**-ముందుగా ఆలయ అర్చకులు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు...**

**వేములవాడ , మే 29 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణమండపములో అర్చకులు ఆశీర్వదించగా రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు.వీరి వెంట వేములవాడ ఎమ్మార్వో విజయ్ ప్రకాష్ రావు,ప్రోటోకాల్ ఏఈఓ జి.అశోక్ కుమార్,ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య,ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

# స్వర్ణగిరి శ్రీనివాసుడికి ఘనంగా తిరుప్పావడ సేవ



**-నాయనానందకరంగా స్వర్ణగిరీశుని కళ్యాణ మహోత్సవం..**

**-మాడ వీధులలో శోభాయమానంగా తిరువీధి ఉత్సవ సేవ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3700 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని ఆర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించారు. భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించు కున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణులు తెలిపారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**



**ఇల్లంతకుంట మే 29 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామంలో గ్రామస్తులకు గురువారం రోజున కమ్యూనిటీ పోలీస్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా సరైన మార్గం ఎంచుకోవాలని గంజాయి ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటితో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. పిల్లల కదలికలను తల్లిదండ్రులు గమనించాల్సిన అవసరం ఉంది. ఒకసారి వ్యసనాల బారిన పడితే వాటి నుంచి తప్పించుకునేందుకు శ్రమించాల్సి వస్తుంది అన్నారు. అనంతరం ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులలో ఏదైనా సమస్యలు ఎదురైనచో డయల్ 100 కు కాల్ చేసినట్లయితే పోలీసులు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు యువత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు అసలైన లబ్ధిదారులకే పంపిణీ చేయాలి

**-ఎంపీడీఓ కు వినతి..**



**జమ్మికుంట,మే 29 ( మన వార్త ప్రతినిధి):** ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అవకతవకలు ఉన్నాయంటూ ఎంపీడీవోకు మడిపల్లి గ్రామ మహిళలు వినతిపత్రాన్ని అందజేశారు. ఇటీవల తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన ఇందిరమ్మఇండ్ల జాబితాలో ఇష్టానుసారంగా కాంగ్రెస్ నాయకుల సమీప బంధువులకు జాబితాలో పేర్లను చేర్చి నిజమైన లబ్ధిదారుల పేర్లు లేకపోవడంతో జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ మహిళలు జమ్మికుంట ఎంపీడీవో కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల పంపకాలలో అవకతవకలపై విచారణ చేపట్టి తిరిగి జాబితా తయారు చేయాలని ఇందిరమ్మ ఇండ్లు తయారు చేసే కమిటీ ఇష్టానుసారంగా తయారు చేయించారని తెలిపారు. అనేక అవకతవకలు జరిగాయి అంటూ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదవ భవనం ప్రారంభోత్సవం..గొల్ల కురుమ భవనం నిర్మాణానికి శంకుస్థాపన

**-హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి..**

**-గజమాలతో స్వాగతం పలికిన చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గొల్ల కురుమల సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజు మధ్యాహ్నం చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో యాదవ సంఘం భవనం ప్రారంభోత్సవం , కురుమ సంఘం నిర్మాణం కోసం భూమి పూజలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీర్ల అయిలయ్యను , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని డప్పు , డోళ్ల చాప్పుళ్ల మధ్య గజ మాలతో గొల్ల కురుమ సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విప్ ఎంపీ లు కలసి భూమి పూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ యాదవ గొల్ల కురుమలు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు చేసిన కృషిని వారు గుర్తు చేశారు. యాదవ గొల్ల కురుమల సమస్యలపై పార్లమెంట్ అసెంబ్లీలో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యాదవ గొల్ల కురుమ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ



**మే 29 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి మండలం ,మార్చాల గ్రామంలో గర్భిణీ స్త్రీలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి మాజీ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో మార్చాల గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు%ు% పిఎసిఎస్ డైరెక్టర్ దేశం పుల్లారెడ్డి,మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, విజయ డైరీ అధ్యక్షులు కాంకల శ్రీశైలం , మాజీ ఎంపిటిసి సభ్యులు కడల సంతోస మల్లేశ్ ,మాజీ ఉప సర్పంచ్ మదన్మోహన్ రావు ,మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, కల్వకుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వట్టేపు కిషోర్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, తాండ్ర తిరుపతయ్య, మార్చాల ఆంజనేయులు, యువ నాయకులు వట్టేపు గణేష్, పెరుమల్ల కృష్ణ ,గర్భిణీ స్త్రీలు మరియు ఆశ వర్కర్లు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ రికార్డులను పరిశీలించిన సీఈఓ



**జహీరాబాద్, మే 29 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల పరిషత్ కార్యాలయం రికార్డులను జిల్లా పరిషత్ సీఈఓ జానకిరాంరెడ్డి పరిశీలించారు. 2022ు23, 2023ు24 వార్షిక ఆదాయ వ్యవహారాల రికార్డులతో పాటు పలు రకాల రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పట్ల సీఈఓ సంతృప్తి వ్యక్తపరిచారు. జిల్లా పరిషత్ కార్యాలయం పర్యవేక్షకులు సూర్యకాంత్, మండల అభివృద్ధి అధికారి కె రాజశేఖర్, జూనియర్ సహాయకులు రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**మే 29 మన వార్త ప్రతినిధి** అర్హులైన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాంపేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు జి శ్రీనివాస్ మూర్తి,మల్లికేడి అంబాజీ, ఎమ్.ఏ.అజీజ్, అన్నారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మఇళ్లనిర్మాణానికిలబ్ధిదారులతో ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని తెలిపారు, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుంది అన్నారు. పేదల అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరిగిందని తెలిపారు,అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని వారు అన్నారు. పేదలకు అండగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని వివరించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం శరత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బి నర్సింలు, హీనా బేగం ఆరిఫ్, పులిజాల విష్ణు, నాయకులు మిడ్తా రమేష్, పిఅంజనేయులు,పి. జంగయ్య కె విష్ణు, కే . వేణు, బి రామకృష్ణ, ఎం బాలస్వామి,గ్రామ పంచాయతీ కారో బార్ జి రవి,పి.చంద్రకళ, పార్టీ, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణామృత ప్రాసన గుళికల వితరణ..



**జమ్మికుంట/హుజురాబాద్, మే 29( మన వార్త ప్రతినిధి)** శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ రామానుజ స్వామి వారి దివ్య ఆశీస్సులతో హుజరాబాద్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో పుష్యమి నక్షత్ర రోజున శనివారం మే 31 వ తేదీన ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు స్వర్ణ అమృత ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించడానికి హుజరాబాద్ వికాస తరంగిణి నిర్ణయించినది. ఈ స్వర్ణామృత ప్రాసన గుళికలు ఆరు నెలల పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లలకు ఇవ్వడం జరుగుతుంది. ఈ ఆయుర్వేదిక గుళికలతో పిల్లల మానసిక సామర్థ్యాలు,జీర్ణ శక్తి నీ మెరుగుపరుస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది, చర్మానికి నిగారింపును ఇస్తుంది, జ్ఞాపకశక్తినిమెరుగుపరుస్తుంది. మేధాశక్తిని పెంచుతుంది. శరీర క్రియలను వేగవంతం చేస్తుంది. మాటలు ఆలస్యంగా వస్తున్న పిల్లలకు సహాయపడుతుంది, గ్రహదోషాలను దూరం చేస్తుంది, అతి ప్రవృత్తి గల పిల్లలను నియంత్రిస్తుంది. ఆటిజం ను ఎదుర్కొనే శక్తిని ఇస్తుంది ఇట్టి గుళికలు కుల మత భేదాలతో సంబంధం లేకుండా ప్రతినెల మన హుజురాబాద్ లోని శ్రీ సీత రామచంద్ర స్వామి వారి ఆలయంలో పుష్యమి నక్షత్రం రోజున ఉదయము 7 గంటల నుండి 10 గంటల మధ్యన ఇవ్వడం జరుగుతుందని హుజూరాబాద్ వికాస తరంగిణి వారు తెలిపారు. ఈ గుళికలను వేసుకోవడానికి అరగంట ముందు మరియు అరగంట తర్వాత ఏమి తినకుండా ఉండవలెను కావున హుజరాబాద్ పట్టణ ప్రజలు పిల్లలు ఆరు నెలల నుండి ,16 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గమనించి ఇట్టి మహత్తర కార్యక్రమంను సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై ముందుకు రావాలని కోరుకుంటున్నాం. పుష్యమి నక్షత్రం నాడు చంద్రుడు భూమికి దగ్గరగా వస్తాడు తద్వారా అన్ని మూలికల యొక్క ఔషధ విలువల శక్తి పెరుగుతాయి ఇది ఔషధ శక్తిని పెంచుతుంది మరియు రోగనిరోధక శక్తిని మరియు పిల్లల జ్ఞాపకశక్తిని మెరుగుపరుచును. అందువల్ల ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఈ యొక్క ఔషధాన్ని అన్ని వికాస తరంగిణి కేంద్రాల్లో మరియు ఉమ్మడి వరంగల్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారి సౌజన్యం తో హుజరాబాద్ వికాస తరంగిణి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరా చార్యులు వికాస తరంగిణి హుజురాబాద్ శాఖ సభ్యులు యతిపతి అరుణ్ కుమార్, డా. దివిటీ అంజనీ దేవి, చిదురాల శ్రీనివాస్, చెరుకుపల్లి శ్రీవాణి, యతిపతి నిరంజన్ కుమార్, అక్కినపల్లి శ్రవణ్, దాసి కుమారస్వామి, చల్లూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణకు ఆదేశించిన డిపిఓ

**జమ్మికుంట, మే 29(మన వార్త ప్రతినిధి)**

సిరిసేడు గ్రామ పంచాయతీలో గతంలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి అంకూస్, గ్రామ ప్రత్యేక అధికారిగానున్న ఎంపీవో వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి నిధుల దుర్వినియోగానికి పాల్పడారని ఆర్టిఐ కార్యకర్త జె. అనిల్ ఈ నెల 22న కలెక్టర్ పమేలాసత్పతి, డీపీవో కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సమగ్ర విచారణ జరిపాలని మండల పంచాయతీ అధికారి రాజేశ్వరరావుకు జిల్లా పంచాయతీ అధికారి అదేశాలు జారీ చేశారు. విచారణ నివేదికను ఏడు రోజుల్లోగా పూర్తి చేసి జిల్లా పంచాయతీ కార్యాలయంలో సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిధుల అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేసిన కాలంలో ప్రస్తుతం విచారణ అధికారిగా ఉన్న ఎంపీఓ రాజేశ్వరరావు సుమారు 6 నెలలు పనిచేశారని, అతన్ని ఏ ప్రకారంగా విచారణ అధికారిగా నియమించారని అనిల్ విమర్శించారు. అంటే అతనది తానే స్వయంగా విచారణ చేసుకోవడం ఏమిటని విస్మయం వ్యక్తం చేశారు. విచారణ అధికారిగా ఎంపీ ఓ రాజేశ్వరరావును కాకుండా వేరే అధికారిని విచారణ అధికారిగా నియమించాలని డిమాండ్ చేశారు.

# పేద ప్రజలకు అండగా బి.టి.ఆర్ ఫౌండేషన్



**-వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి..**

**ఇల్లంతకుంట మే 29 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట (ఎర్నర్సుపల్లి) గ్రామానికి చెందిన పెద్ది మల్లవ్వ-బీరయ్య కూతురు అపర్ణ-నరేష్ వివాహానికి గురువారం రోజున 10వేల రూపాయల విలువ గల టేకు మంచాలను బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు పేదలకు అండగా బి.టి.ఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయాలు అందిస్తూనే వుంటామన్నారు. ఈ సహాయ సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిదులు చుక్క రమేష్,జెట్టి హరికృష్ణ,చుక్క ఎల్లయ్య,జెట్టి హరికృష్ణ,పెద్ది పరుశు రాములు,కమటం పరుశురాం,నాగుల సాయి,జెట్టి ప్రశాంత్,జెట్టి విష్ణు,రావుల భూమయ్య,పెద్ది ఓదెలు,పల్లె రాజు,రాగుల నరేష్,చుక్క అనిల్,చుక్క ఏనుగుల,పెద్ది మారుతి,పెద్ది అజయ్,పెద్ది రాజయ్య,జెట్టి.మల్లయ్య,పెద్ది అభిరామ్ తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

# జర్నలిస్టుల జాతర ను విజయవంతం చేద్దాం



**-జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సభ కు పెద్ద సంఖ్యలో తరలిరావాలి..**
**-ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వాల్పోస్టర్ ఆవిష్కరణ..**
**వేములవాడ మే 29 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను జయప్రదం చేద్దామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ( హెచ్ 143) రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు. వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాల సభ కు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు తల్లి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదం తో 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను,ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్ అల్లం నారాయణ లతో పాటు యావత్ తెలంగాణ జర్నలిస్టుల కృషి అని గుర్తు చేశారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి జిల్లా నుండి జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలివచ్చి జర్నలిస్టుల జాతరను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి ఆయాచితుల జితేందర్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, జిల్లా రమేష్, దేవరాజ్, ప్రచార కార్యదర్శి షేక్ రియాజ్, కోడం గంగాధర్, హరీష్, విష్ణు, రాజేందర్, వెంకటేష్, ఇమ్రాన్, ఫహద్ పాషా, సల్మాన్, శ్యామ్, షోయబ్ లతోపాటు కార్యవర్గం సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఏసిపి నర్సింలును కలిసిన ఆర్యవైశ్య నాయకులు




**గజ్వేల్ మే 29( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎసిపి గా ఇటీవల బాధ్యత చేపట్టిన ఎసిపి నర్సింహులు సార్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన గజ్వేల్ ఆర్యవైశ్య నాయకులు కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాయకులు తోట బిక్షపతి, ఆదిమూలం నారాయణ, అంతునూరి శివకుమార్, గుడాల శేఖర్ తదితరులు.

# కాంగ్రెస్ కార్యకర్తల కుమ్ములాట..



**-మండల కాంగ్రెస్ లో భగ్గుమన్న ( పాత , కొత్త ) వర్గ పోరు.**
**జమ్మికుంట, వే 29( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలో ఇన్చార్జి ప్రణవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వర్గం అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు కొట్లాడుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.పబ్లిక్ లో కొట్టుకున్నారు. పిడి గుద్దులతో దాడులు చేసుకున్నారు.సోషల్ మీడియాకు సంబంధించిన విషయంలో ఇల్లందకుంట మండల ఎన్.ఎస్. యు.ఐ అధ్యక్షులు పసునూటి అన్వేష్ పై, భోగంపాడుకు చెందిన సామాల రాజిరెడ్డి, బత్తుల మల్లేష్, భాస్కర్ లు దాడి చేయ, అన్వేష్ పై పెదవి పగలడంతో పాటు తలపై ఒంటిపై బలమైన గాయాలు కాగా హుటా హుటిన అతనిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సను అందించడం జరిగిందని, అతని పై పెదవికి ఒక కుట్టు పడిందని, తలపై ఒంటిపై తీవ్ర గాయాలయ్యా యని అతని స్నేహితులు తెలిపారు. హుజురా బాద్ నియోజకవర్గంలో ప్రణవ్, బల్మూరి వర్గాల మధ్య వర్గ పోరుతో కాంగ్రెస్ పార్టీ ఉందని, ప్రణవ్ బాబు బల్మూరి వర్గానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అణిచివేతకు గురి చేస్తున్నారని పలువురు బల్మూరి వర్గ నాయకులు కార్యకర్తలు వాపోతున్నారు. ఆ మధ్యనే ప్రణవ్ బాబు సమక్షంలోనే బల్మూరి వర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బాహాటంగానే ప్రణవ్ బాబును ఇదే విషయమై ప్రశ్నించడంతో కొంత గొడవకు దారి తీయగా ప్రణవ్ బాబు కలగజేసుకుని వారికి సర్ది చెప్పడంతో గొడవ సర్దుమనిగింది.అధికారంలో లేకున్నా పార్టీని పట్టుకొని గుండెలలో కాంగ్రెస్ ఊపిరి నింపుకొని,భుజాలపైన హస్తం జెండా మోసుకొని పార్టీకోసం పోరాటం చేసిన పార్టీ సీనియర్ నాయకులను పట్టించుకోవడం లేదని, కొత్తవారికే ప్రాధాన్యత ఇస్తున్నారని కొంతకాలంగా పార్టి కార్యకర్తలలో ముసలం కొనసాగుతుంది.ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించి కాంగ్రెస్ నాయకుల మధ్య సయోధ్యకుదురుస్తేనే పార్టీకి బలం చేకూరుతుందని లేకపోతే హుజరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలహీన పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన సందర్భంగా మోడీ చితపటానికి పాలాభిషేకం బిజెపి నేతలు



**వేములవాడ మే 29 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ పట్టణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని నిజం చేస్తూ నిన్నటి రోజున ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచడం సంతోషదాయకమన్నారు అలాగే మన దేశ జవాన్లకు మద్దతుగా యుద్ధ పరికరాలు సమకూర్చి ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కు పునాదులు వేయడాన్ని గుర్తు చేశారు కిషన్ మోర్చా అధ్యక్షులు మామిండ్ల లక్ష్మిరాజ0 మాట్లాడుతూ ఖరీఫ్ పంటలకు మద్దతు ధరలు పెంచడ%శీ% తో మోదీ కి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి అన్నం నరసయ్య బిల్ల కృష్ణారి నేరెళ్ల సాయి బుర్ర మనీష్ కొన్నాల రఘుపతి బిజెపి నాయకులు రైతులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ ద్వారా జీవిత భద్రత




**గజ్వేల్ మే 29, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సాయి కుమార్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతితో వారి కుటుంబం తీవ్ర విషాదంలో పడింది. ముందుగా తీసుకున్న టాటా ఏ ఐ ఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. సాయి కుమార్ గౌడ్ జనవరి 17, 2025న టాటా ఏ ఐ ఏ అడ్వైజర్ అయినటువంటి గజ్వేల్ కు చెందిన షేర్పల్లి ఆంజనేయులు ద్వారా వార్షిక ప్రీమియంగా 1,25,127 చెల్లించి టర్మ్ పాలసీ తీసుకున్నారు. మార్చి 9, 2025న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు.అయన నామినీగా ఉన్న అంకంగారి ప్రసన్న ఏప్రిల్ 8న క్లెయిమ్ ప్రక్రియ ప్రారంభించారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మే 19, 2025న క్లెయిమ్ మొత్తం 1,90,00,000 ,వారి ఖాతాలోకి జమ చేయబడింది. పాలసీ తీసుకున్న మూడు నెలల్లోనే అనుకోని ప్రమాదంలో మరణించినప్పటికీ కోటి 90 లక్షల ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయినటువంటి అంకం ప్రసన్న అకౌంట్లో జమ చేయడం జరిగింది.టర్మ్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఒక సాధారణ ప్రీమియంతో అకాల మరణంలో కుటుంబానికి కోట్లలో భద్రత అందేలా టర్మ్ ఇన్సూరెన్స్ పనిచేస్తుంది. ప్రతి కుటుంబనేత, జీవిత భద్రతకు ఈ కాలంలో టర్మ్ బీమా తప్పనిసరి.ఈ ఉదాహరణ పాలసీ తీసుకున్న మూడు నెలల లోపు ఆక్సిడెంట్ ద్వారా మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల బీమా తో పాటు 90 లక్షల ప్రమాద బీమా ఇవ్వడం జరిగింది, మీకు బీమా విషయంలో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించడానికి మేము రెడీగా ఉన్నాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఎంప్లాయిస్, ఆదర్శ్ కుమార్, వీరస్వామి, చంద్రశేఖర్, శ్రీకాంత్ లీడర్స్, రాయపోలు ప్రసాద్, దూలం రమేష్, గూడెల్లి రాజు అడ్వైజర్లు, షేర్ పల్లి ఆంజనేయులు, విద్య సాగర్,వెన్నల స్వామి పాల్గొన్నారు. టర్మ్ పాలసీ గురించి అవగాహన పెంచేలా ఈ ఉదాహరణ నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో అడ్వైసరి కమిటీ సమావేశం...




**-జిల్లాలో లింగ నిర్ధారణ చట్టని ఉల్లంఘించే వారి పై కఠిన చర్యలు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి డా.యం మనోహర్ ఆధ్వర్యంలో గురువారం రోజు జిల్లా అధ్యక్షణ డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైసరి కమిటీ పి.సి , పి.యన్.డి.టి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డా.యం.మనోహర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 57 స్కానింగ్ సెంటర్లు ఉండగా 41 స్కానింగ్ సెంటర్లు మాత్రమే పనిచేస్తున్నాయి. 16 స్కానింగ్ సెంటర్లు వివిధ కారణాల వలన పనిచేయడం లేదు అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో మార్చి 2025 నెలలో జరిపిన ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా జిల్లాలోని అన్ని ఆసుపత్రులు , స్కానింగ్ సెంటర్లలో పీసీ , పీఎన్డీటీ అమలు పై ప్రత్యేకంగా బృందం సభ్యులు 41 స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి ఆసుపత్రుల పీసీ , పీఎన్డీటీ చట్టం ప్రకారం రికార్డుల నిర్వహణ మరియు నిబంధనల అమలు తీరును తనిఖీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో చట్టం పటిష్టంగా అమలు చేయుటకై కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఈ క్రింది ముఖ్య అంశాలపై సమీక్ష , చర్చించడం జరిగింది. పీసీ , పీఎన్డీటీ చట్టానికి అనుగుణంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవలని సరైన రికార్డులు నిర్వహించాల్సిన అవసరాన్ని కమిటీ సభ్యులు గుర్తించారు. ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు పలు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. లింగ నిష్పత్తి మెరుగుపర్చేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంపై దృష్టి సారించారు. అలాగే , “బేటీ బచావో – బేటీ పడావో” నినాదంతో కళాజాతరల రూపంలో గ్రామ స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కమిటీ సూచించింది. ఇటీవల రాష్ట్ర పర్యవేక్షణ మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను జిల్లా స్థాయిలో అమలు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పీసీ , పీఎన్డీటీ కి సంబందించిన సలహాలు , సూచనలు మరియు పిర్యాదు చేయడం కొరకు వాట్సాప్ టోల్ ఫ్రీ హెల్ప్లైన్ నెంబర్లు ఏర్పాటు చేసి తద్వారా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని కూడా వివరించారు. పాఠశాల , కళాశాల విద్యార్థులకు పీసీ , పీఎన్డీటీ చట్టంపై , లింగ నిర్ధారణ పరిక్షలు చేయడం నేరము మరియు “బేటీ బచావో %-% బేటీ పడావో” పై పోటీలు , నాటికలు , చిత్ర ప్రదర్శనలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు కార్యక్రమం పై అవగాహన కల్పించవచ్చు అన్నారు. అలాగే , వి.హెచ్.ఎన్.డి గ్రామస్థాయి ఆరోగ్య పరీక్షలు మరియు న్యూట్రిషన్ డే లు కార్యక్రమాల్లో గర్భిణీ , బాలింతలకు చట్టంపై అవగాహన కల్పించేందుకు ఆరోగ్య శాఖ , ఆంగన్వాడీ , స్థానిక సంస్థల సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. జిల్లాలో లింగ నిర్ధారణ చట్టని ఉల్లంఘించే వారి పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రస్తావించారు. ఈ క్రమంలో డేకాయ్ ఆపరేషన్లు , పోలీస్ మరియు రెవెన్యూ శాఖల సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఇలాంటి చర్యలు తీసుకోవడం ద్వారా లింగ నిష్పత్తి మెరుగవుతుందని చట్టం యొక్క ఉల్లంఘనలను అరికట్టవచ్చని కమిటీ అభిప్రాయపడింది. జిల్లాలో పెండింగ్లో ఉన్న , నడుస్తున్న కోర్టు కేసుల పై సమీక్ష నిర్వహించి , న్యాయ సమ్మతంగా..వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డా. ఎల్. యశోద %-% ప్రోగ్రాం అధికారి (ఎంసిహెచ్) , డా. పి. మాలతీ ప్రొఫెసర్ హెచ్ఓడీ (ఓబిజీ) , డా. కవిత హెచ్ఓడీ (పిల్లల విభాగం) , అరుంధతి జిల్లా ప్రజా సంబంధాల అధికారి , సౌజన్య పబ్లిక్ ప్రాసిక్యూటర్ , డా. ప్రమిలా సార్క్ ఎన్జీఓ ప్రతినిధి , శివలింగం సభ్యుడు , నాగరాజు స్కీడ్ ఎన్జీఓ ప్రతినిధి , వి. అంజయ్య డిప్యూటీ. డీ.ఈ.ఎం.ఓ , పి. వసంత కుమారి హెల్త్ ఏడ్యూకేటర్ తదితరులు పాల్గొన్నారని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా.యం మనోహర్ తెలిపారు.

# నేను నాయకుడిని కాదు మీ సేవకుడిని...




**–బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి..**

**ఇల్లంతకుంట మే 29 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలో బి.టి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 పై పెద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ కానుకగా 60 లక్షల రూపాయల టేకు మంచాలను అందజేసినందుకు వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి నీ బుధవారం రోజున రహీంఖన్ పేట గ్రామ ప్రజలు యువకులు,మహిళలు అభిమానంతో శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ వద్ద నుండీ డప్పు చప్పుళ్ళతో టపాసులు కల్చుతూ ర్యాలీగా తీసుకెళ్లి పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ నేను నాయకుడిని కాదు మీ సేవకుడిని అని అన్నారు. మండలంలోని పేద కుటుంబాలకు ఎలాంటి సమస్యలైనా తోడుంటానని బి.టి.ఆర్ ఫౌండేషన్ ద్వారా పేదలకు ఎప్పటికీ అండగా ఉంటామని తెలియజేశారు. అనంతరం రహీంఖాన్ పేట గ్రామ పెద్దలకు యువ సోదరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువత గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమాఖ్య కార్యాలయంలో జిల్లా సమాఖ్య సమావేశం



**–హాజరైన జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**
జిల్లా సమైక్య కార్యాలయంలో జిల్లా సమైక్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రెవెన్యూ కలెక్టర్ వీరారెడ్డి హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక మాట్లాడుతూ నూతనంగా నిర్మించనున్న జిల్లా సమాఖ్య భవనం జిల్లా కలెక్టరెట్ సముదాయంలో నిర్మించుటకు స్థలము కేటాయించడం జరిగిందన్నారు. అమ్మా ఆదర్శ పాఠశాల పనులకు సంబందించిన బిల్లులు త్వరిత గతిన చెల్లింపులు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఉన్న జిల్లా సమాఖ్య భవనమునకు చెందిన స్థలమునకు పూర్తి స్థాయి హద్దులు నిర్ణయించిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంఘాలకు లోన్ ఇప్పించుట తిరిగి చెల్లించుటలో బ్యాంక్ లింకేజి విషయంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ జిల్లాగా ప్రశంసలు పొందేలాగా సహకరించిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి , భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి , డిపిఓ సునంద , డి.పి.యమ్. లు , ఏ.పి.యమ్ లు , అన్ని మండలాల మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు కట్టిస్తాం: ఎమ్మెల్యే సత్యం



**మల్యాల, మే 29(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండలంలోని పలువురు లబ్ధిదారులకు గురువారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సత్యప్రసాద్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలలో ఏనాడు ఒక్క పేదవానికి కూడా ఇల్లు కట్టించలేదు. ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇండ్లు కట్టించామన్నారు. కానీ మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అసలైన పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇంద్రమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించామన్నారు. అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సదుపాయం కల్పించామన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా లోన్స్ మంజూరు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకుంటే దశలవారగా బిల్లులు వస్తాయన్నారు. గత పాలకులు రైతులు వరివేస్తే ఉరి అని అన్నారు కానీ , మన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు వరి వేస్తే సిరులు కురుస్తున్నాయన్నారు. ఆనాడు తప్పతాలు పేరు మీద క్వింటాల్కు నాలుగు నుంచి ఐదుగురు కిలోలు కటింగ్ పెట్టారన్నారు. గత టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారు..వచ్చే ఎలక్షన్ నాటికి ఇల్లు లేని ప్రతి నిరుపేదకి ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆర్డిఓ హౌసింగ్ అధికారులు ఎంపీడీవో ఎంఆర్ఓ సంబంధిత అధికారులు, మరియు నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వర్ గౌడ్ , సింగల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగారెడ్డి తోట్ల చంద్రశేఖర్ మరియు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగానంద్ రెడ్డి, వెలమ లక్ష్మారెడ్డి , ధరమాదిరెడ్డి , జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మేకలక్ష్మణ్, సొంత ప్రకాష్ రెడ్డి కనకట్ల జలంధర్ దిండు ప్రవీణ్ , నరసింహారెడ్డి , ప్రతాప్, వీరభక్తిని ప్రసాద్ ,కంచర్ల లక్ష్మణ చారి ,నక్కా అనిల్ ,మిట్టీ శీను, బండి రవి ,బివి రమణ ,ముద్దం శ్రీనివాస్ ,మరి లక్ష్మణ్, సురేష్, కటుకూరి తిరుపతి స్వామి రెడ్డి , ఎండి ఇమామ్, నాగులపేట సంజీవ్, కొండబత్తి అనిల్, వెంకటేష్ ,దూడం రామాంజనేయులు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలు, ఎరువుల అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలి




**–దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం..**

**హనుమకొండ మే29(మనవార్త ప్రతినిధి):** మంత్రి కొండా సురేఖతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వరంగల్ ఉమ్మడి జిల్లాలో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఎస్పీలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా లో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి సంబంధించిన అంశాలపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను ఉక్కుపాదంతో అరికట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా విక్రయించకుండా నకిలీ ఎరువులు, విత్తనాలను అరికట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే పీడీ యాక్ట్ ను నమోదు చేయాలన్నారు. గత పదేళ్లుగా ఇండ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కలెక్టర్లు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను ప్రభుత్వం అందిస్తుందని, రవాణా ఖర్చులు మాత్రం లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లాల కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారుల పేర్లతో కూడిన బఫర్ జాబితాను రూపొందించాలన్నారు. ఇచ్చిన ఆదేశాలను నిర్లక్ష్యం చేయొద్దని అధికారులకు ఆదేశించారు. మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. సాదా బైనామా విషయం కోర్టు లో ఉందని, కోర్టు సెలవులు పూర్తికాగానే ఈ విషయమై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ పూర్తయిందని, పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి జూన్ 2వ తేదీన గ్రామ పాలన అధికారులను నియమించబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాలన్నారు. రైతులు, భూములు ఉన్న వారిని ఇబ్బందులు పెట్టొద్దన్నారు. రైతులను ఇబ్బందులను పెడితే చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్, టీఎస్ దివాకర, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, ఎస్పీలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఋతు పరిశుభ్రతపై మహిళలకు అవగాహన



**జమ్మికుంట, మే 29( మన వార్త ప్రతినిధి):**
అంతర్జాతీయ ఋతు శ్రావ పరిశుభ్రత దినోత్సవం మరియు యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి జమ్మికుంట మున్సిపల్టీ మోతుకులగూడెంలో యోగ పై మరియు ఋతుపరిశుభ్రతపై కిషోర బాలికలకు మరియు మహిళలకు డాక్టర్ సంధ్యారాణి అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ మహిళలు రుతు శ్రావ సమయంలో సరైన పౌష్టికా హారం తీసుకోవాలని కిషోర బాలికలకు మరియు మహిళలకు సూచించారు. రుతు శ్రావ సమయంలో మహిళలు కనీసం రోజుకు నాలుగైదు గంటలకొకసారి సానిటరీ ప్యాడ్స్ మార్చుకోవాలని, వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని చెప్పారు. బెల్లం, ఆకుకూరలు, ఖర్జూర,పాలు, పండ్లు, పెరుగు, గుడ్లు పౌష్టికరమైన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ అంతర్జాతీయ రుతు శ్రావ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో 5 రోజుల పాటు కిషోర బాలికలకు, మహిళలకు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో మరియు అన్ని గ్రామాలలో అవగహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, ఆరోగ్య విద్యాభోధకుడు ఎ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, ఏ ఎన్ ఎం సరళ, టిబి కోఆర్డినేటర్ తిరుపతి, సరిత, శైలజ ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ధ్యేయం



**– రెండవ దఫాలో మిగతా వారికి కల్పిస్తాం.**
**– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరశురాం రావు.**

**జమ్మికుంట, మే 29( మన వార్త ప్రతినిధి):**
ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టా రీతిగా పైసలకి ఇండ్ల జాబితాను తయారు చేశారని జమ్మికుంట మండల మడిపల్లి గ్రామ మహిళలు ఆరోపణలు చేయడం సరైనది కాదు అని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు వీరమనేని పరుశురాం రావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎవరికైనా ఇండ్లు ఇచ్చారా లేదా సంక్షేమ పథకాలలో ప్రతి ఒక్క లబ్ధిదారుడు లబ్ధి పొందాడా అని ఆయన ప్రశ్నించారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతి పేదవానికి ఒక సొంతింటి కల నెరవేరాలని ఇందిరమ్మా ఇండ్ల పథకం తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా అర్హులకి,పేదలకి ఇల్లు ఇచ్చే క్రమంలో మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల మంజూరు చేసి ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చారు అయితే కొందరు జీర్ణించుకోలేని వ్యక్తులు మహిళలను రెచ్చగొట్టి వారిని రోడ్డు ఎక్కే విధంగా చేసి వెనుక ఉండి నడిపిస్తున్నారు అని వారు మండిపడ్డారు మహిళలు ఆలోచించాలి ఎవరు ఎన్ని చెప్పినా మీ ముందు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుంది కావున ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని ఆలోచించాలి కచ్చితంగా రెండో జాబితాలో లేదా మూడో జాబితాలలో అందరికీ ఇండ్లు వచ్చి రాష్ట్ర మొత్తం ఇందిరమ్మ ఇండ్ల తోనే కనబడుతుందని తెలియజేసారు మా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దేనికి లొంగరని దేనికి ఆశించరని తెలిపారు.